క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు

పాతపట్నం: పాతపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా అధ్యక్షుడు ఎన్ని లింగరాజు గురువారం ప్రారంభించారు. మొదటి రోజు మజ్జిగను అందజేశారు. కన్వీనర్ నాగుపల్లి శ్రీనివాసరావు, జోనల్ కో ఆర్డినేటర్ కె.వి.రమణమూర్తి, వై.కృష్ణారావు, చిన్నారావు, బి.సత్యనారాయణ, పి.రామరాజు, జి.కృష్ణారావు, రాంబాబు, శ్రీనివాసరావు, కిరణ్‌కుమార్, నాగమణి, చంద్రకుమారి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందజేత



చెక్కు అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: ఆమదాలవలస మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఎజీఎస్ (లాస్ట్ గ్రేడ్ సరీ్వస్) ఉద్యోగులుగా పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన కూన వెంకటరావు, దుంపల సత్యం కుటుంబాలకు ప్రభుత్వ ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసింది. ఒక్కో కుటుంబానికి రూ.రెండు లక్షల చొప్పున (చెక్కులు) స్పీకర్ తమ్మినేని సీతారాం గురువారం మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలోనే బీసీలకు పెద్దపీట



కార్పొరేషన్ చైర్‌పర్సన్లు హైమావతి, రాణి

నరసన్నపేట: వైఎస్సార్‌సీపీలోనే బీసీలకు ఉన్నతస్థానం లభించిందని రాష్ట్ర పొందర, కూరాకుల, శ్రీశైన కార్పొరేషన్ చైర్‌పర్సన్‌లు రాజాపు హైమావతి, చీపురు రాణి అన్నారు. గురువారం వీరు నరసన్నపేటలో మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ కుల గణన చేయడానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగీకరించడం, దీనికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. ఎప్పటినుంచో బీసీ కుల గణన చేయాలని బీసీ సంఘాలు కోరుతున్నాయన్నారు. గతంలో ఎవరూ సాహసించలేదని, సీఎం జగన్ కృషితో కుల గణన జరుగుతుండటం పట్ల ఆనందంగా ఉందన్నారు. ఏయే కులాల జనాభా ఎంత ఉందనేది స్పష్టంగా తెలియనుందన్నారు. బీసీలకు మరింతగా మేలు జరగాలంటే సీఎం జగన్‌కు అండగా ఉండాలన్నారు.

గ్యాస్ వాడకంపై అవగాహన



మాట్లాడుతున్న హెచ్‌పీసీఎల్ డీజీఎం సుందర్ వదన్

నరసన్నపేట: సురక్షితంగా గ్యాస్ వాడకంపై ఏజెన్సీలు విరివిగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని హెచ్‌పీసీఎల్ డీజీఎం ఎ.సుందర్ వదన్ అన్నారు. మండలంలో వీఎన్‌పురం కాలనీ వద్ద స్థానిక ధర్మాన రామలింగన్నాయుడు గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్యాస్ వినియోగం బాగా పెరిగిందని, చాలామంది తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదన్నారు. అత్యవసరం అయితే 1906కి ఫోన్ చేయాలని గ్యాస్ వినియోగదారులకు సూచించారు. సేల్స్ ఎగ్జిక్యూటీవ్ శ్రీహర్ష, రామలింగన్నాయుడు గ్యాస్ ఏజెన్సీ డీలర్ ధర్మాన రామదాస్, వీఎన్‌పురం, వేదమాత గ్యాస్ ఏజెన్సీ డీలర్ దుప్పల రవీంద్రబాబు, సర్పంచ్‌లు పుట్టా ఆదిలక్ష్మి, యాబాజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

128 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు శ్రీధర్

పాతపట్నం: మండలంలోని సీతారాంపల్లి గ్రామంలోని ఎంపీపీ పాఠశాల వద్ద బైదలాపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 128 మందికి వైద్యుడు ఐ.శ్రీధర్ వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ ధర్మాన కుమార్‌రెడ్డి, లక్ష్మణరావు, బాబూరావు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



ఆమదాలవలస రూరల్: కట్యాచార్యులపేటలో స్టిక్కర్ అతికిస్తున్న సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు



సారవకోట: వెంకటాపురంలో కరపత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పొందూరు: ధర్మపురంలో కరపత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొత్తూరు: చాకలివీధిలో స్టిక్కర్లు అతికిస్తున్న సర్పంచ్ పడాల కృష్ణవేణి, వైఎస్సార్‌సీపీ నాయకులు



బూర్జ: ఓ.వి.పేటలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మా నమ్మకం నువ్వే జగన్



ఎల్.ఎన్.పేట: యంబరాంలో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న తూర్పుకాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మామిడి శ్రీకాంత్

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు మంజూరు చేయటంలో సమాన ప్రాధాన్యం ఇచ్చారని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లో గురువారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



సరుబుజ్జిలి: తురకపేటలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నరసన్నపేట: రాజీవ్‌నగర్‌లో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ బూరల్లి శంకర్



పాతపట్నం: కొరసవాడలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకురాలు కర్రి రజని

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస: పార్వతీశ్వరునిపేటలో వృద్ధుడితో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



బూర్జ: పాలవలసలో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని పాలవలస పంచాయతీ కొత్తవలస, మర్రిపాడు, కొత్తలక్ష్మీపురం గ్రామాల్లో నాల్గో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పాలవలస గ్రామంలో ఉపాధి నిధులు రూ.13 లక్షలతో నిర్మాణం చేపట్టిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు వివరించారు. కొత్తవలసకు పక్కా రహదారి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరారు. రూ.32 లక్షలు నిధుల మంజూరు చేయడం జరిగిందని స్పీకర్ తెలిపారు. మర్రిపాడులో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. అంగన్‌వాడీ భవనం నిర్మాణం చేపట్టాలని విన్నవించారు. వీటిని పరిష్కరిస్తానని స్పీకర్ హామీ ఇచ్చారు. ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు, స్థానిక సర్పంచ్ జల్లు అంభుజాక్షి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గుమ్మడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన

ఆమదాలవలస: ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని తమ్మినేని సీతారాం అన్నారు. మున్సిపాలిటీ పరిధి ఒకటో వార్డు పార్వతీశ్వరునిపేటలో గురువారం నిర్వహించిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో స్పీకర్ పాల్గొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా రాష్ట్రం నిలిచిందన్నారు. సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాలు గ్రామ స్వరాజ్యానికి నాంది పలికాయన్నారు. మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, వార్డు సచివాలయం కో ఆర్డినేటర్ అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు, పార్టీ నాయకులు సంపతిరావు రామారావు, మెట్ట చక్రధర్‌రావు, బొడ్డేపల్లి రమణ మూర్తి, మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- స్పీకర్ తమ్మినేని సీతారాం



మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. స్పీకర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్సుకు సంబంధించి రూ.6 వేలు చెల్లింపులు జరిగేలా సీఎం జగన్‌మోహన్ రెడ్డి చర్యలు చేపట్టారన్నారు. మున్సిపల్ కార్మికుల రూ.15 వేల వేతనానికి అదనంగా రూ.6 వేలు ఓహెచ్ఏ ను ప్రభుత్వం చెల్లించేలా చర్యలు చేపట్టిందన్నారు. ఈ మొత్తం కలిపి పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు రూ.21 వేలకు పెరిగిన విషయాన్ని గుర్తుచేశారు. మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య భృతిని చెల్లించిన ఘనత ఏపీ సర్కార్‌కే దక్కిందన్నారు. మూడో పార్టీగా ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఆప్కాస్‌లో చేర్చి, న్యాయమైన వేతనాలు మున్సిపల్ కార్మికులకు దక్కేలా చొరవ చూపామన్నారు. పారిశుద్ధ్య కార్మికులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. తమ కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకునేందుకు వైట్ రేషన్ కార్డు మంజూరు అయ్యేలా చూడాలని కోరారు. కింది స్థాయి వర్గాలకు అమలు చేస్తున్న అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు వర్తింపజేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు, ముఖ్య నాయకులు బోర చిన్నమనాయుడు, మాజీ కౌన్సిలర్లు దుంపల శ్యామలరావు, జె.కె.వెంకుబాబు, కుసుమంచి శ్యామ్‌ప్రసాద్, సిల్లా మల్లికార్జునరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పొన్నాడ చిన్నారావు, పొడుగు శ్రీను, సాదు చిరంజీవి, సంపతిరావు రామారావు, పొదిలాపు తిరుపతి, కొప్పిలి సత్యనారాయణ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు

గైర్హాజరైన వారిపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీపీ కర్నేన దీప

బూర్జ: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు అధ్యక్షతన ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు ఆధ్వర్యంలో గురువారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులకు మెమోలు జారీ చేసి, వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందికి ఎంపీడీఓ ఆదేశించారు. శాఖల వారిగా సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ డీఈ కె.మౌళి మాట్లాడుతూ మండలంలో 1754 జగనన్న ఇళ్లు మంజూరయ్యాయని, వాటిలో 1002 ఇళ్ల పనులు ప్రారంభించామన్నారు. ఇందులో 682 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన 752 ఇళ్లు ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. వ్యవసాయ శాఖాధికారి వి.రాజేశ్వరరావు మాట్లాడుతూ ఖరీఫ్‌కు 500 క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరమని, మార్టెర్ సాంబ, కొత్త స్వర్ణ విత్తనాలు రైతులు కోరుతున్నట్లు తెలియజేశారు. ఏపీఓ వి.రాజేకుమార్ మాట్లాడుతూ మండలానికి 1046 పనులు ఉపాధి హామీ ద్వారా రూ.29221407 కేటాయించినట్లు తెలిపారు. లచ్చయ్యపేటలో రక్షిత మంచినీటి పథకం ఉన్నప్పటికీ తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని కంట్లాం సర్పంచ్ ఎస్.ఉదయకుమార్ తెలిపారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, ఏఎంసీ చైర్‌పర్సన్ బెవర కృష్ణవేణి, స్థానిక సర్పంచ్ ఏగు అనురాధ, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

అదుపుతప్పిన కారు



ముందుభాగం దెబ్బతిన్న కారు

మెళియాపుట్టి: మండలంలోని చాపర గ్రామానికి చెందిన ఆర్ఎంపీ జి.డి.నాయుడు కారు అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. మెళియాపుట్టి నుంచి టెక్కలి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి వెంకటాపురం వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకుంది. కారు ముందుభాగం బాగా దెబ్బతింది. కారులో ఉన్నవారికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.

సీఎం జగన్‌కు అండగా ఉండాలి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



జిల్లోడిపేటకు పడవలో వెళ్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పార్టీ నాయకులు

హిరమండలం: ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకరిస్తున్నారని, ఆయనకు ప్రజలు అండగా ఉండాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. మండలంలోని జిల్లోడిపేట గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో గురువారం ఆమె పాల్గొని ప్రభుత్వం అందించిన పథకాలను ప్రజలకు వివరించారు. జిల్లోడిపేటకు చేరుకునేందుకు మహేంద్రతనయ నదిలో పడవ ప్రయాణం చేశారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏపీ సురేష్, రామారావు, మురళి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ప్రత్యేక నివాళి



సారవకోట మండలంలోని అవలింగి జేబీటీ పాఠశాల విద్యార్థులు గురువారం 132 ఆకారంలో కూర్చున్నారు. శుక్రవారం బీఆర్ అంబేడ్కర్ 132 జయంతి పురస్కరించుకుని విద్యార్థులు ఇలా కూర్చున్నట్లు పాఠశాల డైరెక్టర్ మోహనగాంధీ తెలిపారు.

– సారవకోట

ఏళ్లనాటి కల.. సాకారమైన వేళ..



పాతపట్నం: నియామక పత్రాలను అందజేస్తున్న ఎంఈఓ మణికుమార్



హిరమండలం: ఉపాధ్యాయులకు నియామకపత్రాలు అందజేస్తున్న ఎంఈఓ రాంబాబు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయంతో 1998–డీఎస్సీ అభ్యర్థుల ఏళ్ల నాటి కల సాకారమైంది. వీరికి ఉద్యోగాలు కల్పించడంతో ఆ కుటుంబాల్లో ఆనందం నెలకొంది. గురువారం ఎంఈఓల చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. సుమారు 25 ఏళ్ల తర్వాత ఉద్యోగాలు పొందినందుకు ఎంతో సంతోషంగా ఉందని అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లూ ఎన్నో పోరాటాలు సాగించినా కొలువు దక్కలేదని, ప్రస్తుతం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పుణ్యమా అని మా కలలు ఫలించాయన్నారు. సీఎం జగన్‌కు రుణపడి ఉంటామన్నారు.

–సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: ఎంఈఓ కార్యాలయ సిబ్బందికి జాయినింగ్ ఆర్డర్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు



సారవకోట: నియామక పత్రాలు అందజేస్తున్న ఎంఈఓ



కొత్తూరు: ఎమ్మార్సీ వద్ద నియాకపత్రాలు చూపిస్తున్న 1998–డీఎస్సీ ఉపాధ్యాయులు



మెళియాపుట్టి: ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎంఈఓ దేవేంద్రరావు

సంక్షిప్తంగా..

విద్యార్థులకు అభినందన



బహుమతులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

సారవకోట: మండలంలోని అలుదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ చిత్రలేఖనంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గురువారం అభినందించారు. గత నెలలో విజయవాడకు చెందిన డ్రీమ్ చిల్డ్రన్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన చిత్రలేఖన పోటీలలో 7 బంగారు, 7 వెండి పతకాలు సాధించినట్లు హెచ్ఎం విలియమ్స్ తెలిపారు. 30 మంది విద్యార్థులు గీచిన చిత్రాలను వారికి పంపించామని, ఉత్తమ చిత్రాలను వారు గుర్తించి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. చిత్రలేఖనలో విద్యార్థులకు శిక్షణిస్తున్న ఉపాధ్యాయుడు జన్ని రమేష్‌ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం, ఆర్‌కేబీల ప్రారంభోత్సవం రేపు

జలుమూరు: మండలంలోని జోనంకి పంచాయతీలో సచివాలయం, రైతు భరోసా కేంద్రాల భవనాలను శనివారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ వాన గోపి, సర్పంచ్ జి.వి.రమణి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ వీటిని ప్రారంభిస్తారన్నారు. మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

జలుమూరు: వేసవి నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎంపీపీ వాన గోపి అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో గురువారం సమావేశం నిర్వహించారు. జల్‌జీవన్ మిషన్ కార్యక్రమంలో తాగునీరు అందని గ్రామాలతోపాటు టాంక్‌లు వినియోగంలో లేనివి గుర్తించి, చేతి పంపులు వినియోగంలోకి తేవాలన్నారు. ఎంపీడీఓ రవి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు



పైప్ లైన్ పనులు నిర్వహిస్తున్న దృశ్యం

పొందూరు: పొందూరు గ్రామంలో కుళాయిల ద్వారా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. నాలుగు రోజులుగా మరమ్మతు పనులు చేశారు. పొందూరుకు సమీపంలో ఏడు కానాల దగ్గర పైపులైన్ లీకవ్వడాన్ని గుర్తించారు. మరమ్మతులు చేపట్టి తాగునీటిని పునరుద్ధరించారు. ఆయా పనులు సర్పంచ్ రేగిడి లక్ష్మి పర్యవేక్షించారు.

తీర్మానం వెనక్కు తీసుకోవాలి

కొత్తూరు: ఆదివాసీలకు రాజ్యాంగబద్ధంగా వస్తున్న చట్టాలను ప్రభుత్వాలు సక్రమంగా అమలు చేయాలని జాతీయ ఆదివాసీ అఖిల పక్ష ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షుడు, ఖమ్మం మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర అన్నారు. కొత్తూరులో శుక్రవారం మాట్లాడారు. బోయ, వాల్మీకలను అదివాసీ కులాల జాబితాలో చేర్పించేందుకు అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తీర్మానం వెనక్కి తీసుకోకపోతే జాతీయ స్థాయిలో జూన్ 11న భద్రాచలంలో ఆందోళన చేస్తామన్నారు. గిరిజన ఐక్యవేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దివ్వల లక్ష్మీనారాయణ, పాడి రామన్న తదితరులు పాల్గొన్నారు.